క్లుప్తంగా

రామాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : మండలంలోని యర్రమాచుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయ ప్రారంభోత్సవ వేడుకల్లో కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం, బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు జరగ్గా, బుధవారం శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ గణపతి సహిత ధ్వజ యంత్ర ప్రతిష్ఠ, సీతారాముల వారి శాంతి మహోత్సవం, హోమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోకటం లక్ష్మీనారాయణరెడ్డి, మునిరెడ్డి, నాగమల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైన కమలాపురం విద్యార్థి


ప్రశాంత్

కమలాపురం : కమలాపురం పట్టణంలోని తూర్పు గండ్లూరు కాలనీకి చెందిన డి.ప్రశాంత్ అనే 4వ తరగతి విద్యార్థి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికయ్యాడు. ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైనట్లు పెద్దచెప్పలి హైస్కూల్ పీడీ సునీల్ తెలిపారు. జిల్లాకు 20 సీట్లు ఉండగా అందులో ప్రశాంత్ ఒకడని, ఇప్పటికి కమలాపురం నుంచి 8 మంది స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ప్రస్తుతం 3వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి ఉంటే తనను సంప్రదించాలని కోరారు. కాగా స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైన ప్రశాంత్ తల్లిదండ్రులు వినయ్, లూనా పీడీకి కృతజ్ఞతలు తెలిపారు.

నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి

చింతకొమ్మదిన్నె : వర్షాభావ పరిస్థితులతో నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని రసూల్‌పల్లి, లింగారెడ్డిపల్లి, దౌలతాపురం, లక్కిరెడ్డిపల్లి గ్రామాల్లో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో అత్యధికంగా 403.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావల్సి ఉండగా నేటికి సాధారణ వర్షపాతం కింద 191.6 మిల్లీ మీటర్లు మాత్రమే నమోదైందన్నారు. ఆర్‌బీకే అధికారులు ఈ క్రాప్‌లోని నిబంధనలు సడలించి మొలక దశలో ఎండిపోతున్న పంటలకు కూడా ఈ క్రాప్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాలకృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఆర్డీఓ

సింహాద్రిపురం : మండల పరిధిలోని గురిజాల గ్రామంలో బుధవారం ఆర్డీఓ వెంకటేష్ ఎన్నికలకు సంబంధించిన బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బూత్‌లలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పులివెందుల ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జగదీష్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచడం అలవాటు చేసుకోవాలి

వీరపునాయునిపల్లె : ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని వెల్దుర్తి గ్రామ సర్పంచ్ విశ్వనాథ్ అన్నారు. బుధవారం వెల్దుర్తి గ్రామంలో ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులతో కలసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడంతో మన బాధ్యత పూర్తి కాదని ప్రతి ఒక్కరూ ఒక మొక్కను పెంచే బాధ్యత తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

వెట్టి చాకిరి నిర్మూలనకు పాటుపడాలి

చెన్నూరు : వివిధ పనులు, పరిశ్రమలలో బాల కార్మికుల చేత వెట్టి చాకిరి చేయించడం నేరమని ఉపకార్మిక కమిషనర్ బి.శ్రీకాంత్ నాయక్ హెచ్చరించారు. చెన్నూరులోని ఇటుకల బట్టి యజమానులకు బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కల్పించారు. బుధవారం ఉప కార్మిక కమిషనర్ చెన్నూరు పరిధిలోని ఇటుకల బట్టీలలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప కార్మిక కమిషనర్ మాట్లాడుతూ ఇటుకల బట్టీలు, ఇతర పనులలో పిల్లల చేత పనులు చేయించకూడదన్నారు. ఒకవేళ అలా చేయిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్మిక శాఖ అధికారులు, మహిళ సంరక్షణ కార్యదర్శులు చంద్రకళ, లీలా రాణి, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

అర్హత ఉంటే చాలు ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు

ఎర్రగుంట్ల : అర్హత ఉంటే చాలు సంక్షేమ ఫలాలు ఇంటి ముందుకే వచ్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎర్రగుంట్ల, నిడుజివ్వి గ్రామాలలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల వల్ల ప్రతి ఇంటికి లబ్ధి చేకూరి ఆ ఇంటిలో వెలుగు నెలకొందన్నారు. తర్వాత వినతులు స్వీకరించారు.

చంద్రయాన్-3 సఫలం.. మిన్నంటిన సంబరం


చంద్రయాన్-3 విజయోత్సవ ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తదితరులు


జాతీయ జెండాతో ఆనందం వ్యక్తం చేస్తున్న దళిత సంఘాల నాయకులు

పులివెందుల టౌన్ : ప్రపంచదేశాలు గర్వించేలా ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 విజయవంతం కావడంపై సర్వత్రా సంబరాలు మిన్నంటాయి. పులివెందులలో బుధవారం సాయంత్రం విద్యార్థులతో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ ఇస్రో శాస్త్రవేత్తలను అభినందిస్తూ ప్రపంచదేశాలే భారదేశంవైపు చూసేలా చేశారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశ ఉన్నతికి పాటుపడతారని ఆకాంక్షించారు. అనంతరం స్థానిక పూలంగళ్ల సర్కిల్ వద్ద బాణసంచా పేలుస్తూ బ్యాండ్ వాయిద్యాలతో విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. 400 మీటర్ల జాతీయ పతాకాన్ని పట్టుకొని విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాధరి విద్యాసంస్థల సీఈఓ భానుప్రకాష్, కౌన్సిలర్లు పార్నపల్లె కిషోర్, మానవత సంస్థ చైర్మన్ డీవీ కొండారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్దయ్య, ప్రశాంత్, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


టీవీలో వీక్షిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

దేశ ప్రతిష్ఠ మరింత పెరిగింది

జమ్మలమడుగు : భారతీయ శాస్త్రవేత్తలు చంద్రయాన్ విజయవంతం చేసి దేశప్రతిష్ఠ ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని ఎస్సీ ఎస్టీ మాజీ మానిటరింగ్ సభ్యుడు, బీజేపీ దళిత మోర్చా నాయకుడు మేకల ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం చంద్రయాన్ విజయవంతం కావడంతో స్థానిక ఎస్సీ కాలనీలోని విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి త్రివర్ణ పతాకాలతో పురవీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు.

చంద్రయాన్ సక్సెస్‌లో ఏపీ కీలక పాత్ర

జమ్మలమడుగు : చంద్రయాన్ విజయవంతం కావడంలో మన ఆంధ్రప్రదేశ్ పాత కూడా కీలకమని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం చంద్రయాన్-3 విజయవంతంగా చంద్రుడిపై దిగడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ విలేకరులతో మాట్లాడారు. దాదాపు నాలుగు లక్షల కిలోమీటర్ల దూరం చంద్రయాన్ ప్రయాణించి చంద్రుడి దక్షిణ ధ్రువంపై సురక్షితంగా ల్యాండ్ కావడంతో ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయన్నారు. ఇలాంటి ప్రయోగాలు మన రాష్ట్రం నుంచి మరిన్ని విజయవంతమై దేశానికి , మన రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు.

నాడు దుర్భరం.. నేడు సుందరం


గతంలో వలసపల్లె రోడ్డు దుస్థితి


ప్రస్తుతం వలసపల్లె రోడ్డు పరిస్థితి

- ఎర్రగుంట్లలో రూపురేఖలు మారిన వలసపల్లె రోడ్డు రస్తా
- ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.2.80 కోట్లతో రోడ్డు నిర్మాణం

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలోని వలసపల్లె రోడ్డు అభివృద్ధికి నిదర్శనంగా నిలిచింది. జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డీఎంఎఫ్ నిధులు సుమారు రూ.2.80 కోట్లు మంజూరు చేయించారు. గత టీడీపీ పాలనలో చిన్నపాటి వర్షం పడితే చాలు వలసపల్లి రోడ్డులో రోడ్లపై నీరు నిలిచి ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజలు అవస్థలు పడేవారు. ఈ పరిస్థితి గమనించిన ఎమ్మెల్యే డాక్టర్‌మూలె సుధీర్‌రెడ్డి పలు మార్లు ఈ వలసపల్లె రోడ్డులో పర్యటించి ఈ రోడ్డును దుస్థితిని గమనించి సుమారు రూ.2.80 కోట్లతో డ్రైనేజీ, సిమెంట్ రోడ్డును పోలీస్ స్టేషన్ సమీపం నుంచి వలసపల్లె వంక వరకూ నిర్మించారు. ప్రస్తుతం అతి భారీ వర్షాలు పడినా చుక్క నీరు కూడా రోడ్డుపైన నిలబడకుండా పోతున్నాయి. ఈ ప్రాంత ప్రజలందరూ జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

అర్హత కలిగిన ప్రతి మహిళా పొదుపు సంఘాల్లో చేరాలి

డీఆర్డీఏ పీడీ ఆనందనాయక్


మాట్లాడుతున్న పీడీ ఆనందనాయక్

పులివెందుల రూరల్ : అర్హత కలిగిన ప్రతి మహిళా పొదుపు సంఘాల్లో సభ్యురాలిగా చేరాలని డీఆర్‌డీఏ పీడీ ఆనంద్ నాయక్ అన్నారు. బుధవారం డీఆర్‌డీఏ కార్యాలయంలో ఏపీఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగి ఉండి 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు ఉన్న మహిళలందరినీ పొదుపు సంఘాలలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయిలో జరిగే లావాదేవీలు అన్ని కూడా పారదర్శకంగా ఉండాలన్నారు. జగనన్న పాలు వెల్లువలో భాగంగా పులివెందుల నియోజకవర్గంలోని 165 గ్రామాలలో ఆటో మిల్క్ కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి పాడి పరిశ్రమ అభివృద్ధికి పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ నీలకంఠారెడ్డి, ఏడు మండలాల ఏపీఎంలు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే సీఎం ఆశయం


జగనన్న మహిళా మార్టును పరిశీలిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, వరప్రసాద్

పులివెందుల రూరల్ : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పాత బస్టాండ్ సమీపంలో ఉన్న మెప్మా కార్యాలయంలో మహిళలతో వారు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదిత్యా బిర్లా కంపెనీలో ఉద్యోగావకాశాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. ఇంటర్వ్యూలకు అన్ని వార్డుల నుంచి దాదాపు 90 మంది హాజరయ్యారన్నారు. ఆదిత్యా బిర్లా కంపెనీలో ఉద్యోగాలు చేసే వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. అనంతరం పక్కనే ఉన్న జగనన్న మహిళా మార్టును వారు పరిశీలించారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు గంగులయ్య, నాయుడు, నాగన్న, హరిత తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ


సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి

చక్రాయపేట : మండలంలోని చిలేకాంపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించతల పెట్టిన విద్యుత్ సబ్‌స్టేషన్‌కు బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. చక్రాయపేట జెడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ రైతులతో పాటు గృహాలకూ నాణ్యమైన విద్యుత్ అందించాలన్న లక్ష్యంతో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డిలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లి ఈ సబ్‌స్టేషన్ మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి, సర్పంచ్ బాగాదమ్మ ఉత్తయ్య, ఎంపీడీఓ శివారెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ ప్రవీణ్ కుమార్, స్థలదాత మోరం హరినాథరెడ్డి తనయుడు లోకేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులపై అధికారులతో సమీక్ష


నాడు-నేడు పనులపై అధికారులతో చర్చిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తదితరులు

పులివెందుల టౌన్ : నాడు-నేడు కింద జరుగుతున్న పనుల గురించి బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలతో కలసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరుస్తూ అందులో చదువుతున్న విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులను కల్పించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. పిల్లలకు ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అంతేకాకుండా పదో తరగతి విద్యార్థులు అధిక శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ బండి వీరారెడ్డి, ఉపాధ్యాయులు, నాడు-నేడు పథకం పనులను పర్యవేక్షిస్తున్న సచివాలయ అమేనిటీ సెక్రటరీలు పాల్గొన్నారు.

వేరుశనగ పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి


వేరు శనగ పంటను పరిశీలిస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకుడు నరసింహారెడ్డి

వీరపునాయునిపల్లె : వేరుశనగ పంటలో అధిక దిగుబడి సాధించేందుకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకుడు నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొమ్మద్ది గ్రామంలో సాగు చేసిన వేరుశనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 815 ఎకరాల్లో వేరుశనగ పంటను సాగు చేశారన్నారు. ప్రస్తుతం వేరుశనగ పంట పూత దశలో ఉందని ఈ దశలో ఎకరాకు 2వందల కేజీల జిప్సమ్ వేయడంతో పాటు భూమిని కలియదున్నడం వలన మంచి దిగుబడులతో పాటు నూనె శాతం అధికమవుతుందన్నారు. వేరుశనగలో పచ్చదోమ, పేను బంక వంటి రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉందని దీని నివారణ కోసం ఎకరాకు మాంకోజెబ్ 400 గ్రాములు, కార్బండైజిమ్ 200 గ్రాముల చొప్పున 2 వందల లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. పంట నమోదు ఆధారంగానే ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్యామ్ బాబు, రైతు భరోసా సిబ్బంది గురుప్రసాద్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

ప్రతి పోలింగ్ స్టేషన్‌ను సందర్శించాలి


మాట్లాడుతున్న ఈఆర్‌ఓ చంద్రమోహన్

కమలాపురం : అన్ని మండలాల తహసీల్దార్లు బీఎల్ఓలతో కలిసి ప్రతి పోలింగ్ స్టేషన్‌ను సందర్శించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్ తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అన్ని మండలాల తహసీల్దార్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ నిర్వహించేందుకు పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులు ఉన్నాయా? లేక వసతులు కల్పించాలా? అనే వివరాలు తెలియజేయాలన్నారు. ఈ నెల 29వ తేదీలోపు పోలింగ్ స్టేషన్ల ప్రతిపాదనలు పంపాలన్నారు. ఓటరు జాబితా వెనుక వైపు పోలింగ్ స్టేషన్ ఫొటోతో సహా గూగుల్ మ్యాప్ సైతం ముద్రించి ఉంటుందన్నారు. ఎవరినీ అడగకుండా ఓటర్లు నేరుగా గూగుల్ మ్యాప్ ద్వారా పోలింగ్ స్టేషన్‌కు చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు సరస్వతి, ఉదయభాస్కర్ రాజు, నారాయణరెడ్డి, శంకరయ్య, నాయకులు ఉత్తమారెడ్డి, ఎన్‌సీ పుల్లారెడ్డి, ఖాదర్‌బాషా, బాబుల్, శ్రీనివాసులురెడ్డి, రామ్‌ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే దిక్సూచి

- సంక్షేమ పథకాల అమల్లో ఏపీ ఆదర్శం
- కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి


వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

వేముల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ దేశానికే దిక్సూచిగా నిలుస్తోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లె గ్రామంలో బుధవారం పాడా ఓఎస్డీ అనిల్ కుమార్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ బయపురెడ్డిలతో కలిసి సచివాలయం, ఆర్‌బీకే, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సచివాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయాలను ఏర్పాటు చేసి ఇంటి వద్దకు పాలన తీసుకొచ్చి గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని జగనన్న సాకారం చేశారన్నారు. జగనన్న అమలు చేస్తున్న పథకాలతో రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. గతంలో ప్రజలు పనుల కోసం మండల కార్యాలయాలకు వెళ్లేవారని దీంతో కాలయాపనతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారన్నారు. ఇబ్బందులు లేకుండా ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన తీసుకురావడంతో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని వారి ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగనన్న సచివాలయాలు ఏర్పాటు చేశారన్నారు. ఏపీని ఆదర్శంగా తీసుకుని దేశంలోని ఇతర రాష్ట్రాలు సచివాలయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. అలాగే వైఎస్సాఆర్ రైతు భరోసా, సున్నా వడ్డీ, ఉచిత పంటల బీమా , పథకాలు అందించడంలో ఆర్‌బీకేలు అన్నదాతలకు అండగా నిలిచాయన్నారు. నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించడం ద్వారా రైతు భరోసా కేంద్రాలు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. గ్రామాలలో అత్యవసర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగాదేవి, మండల పరిశీలకుడు రామలింగారెడ్డి, బీసీబీ డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు లీలావతి, సర్పంచ్ గంగరాజు, ఓబుళరెడ్డి, ఈఈలు, రవిచంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఏడీ శ్రీకాంత్, ఎంపీడీఓ విజయ రాఘవరెడ్డి, తహసీల్దార్ వెంకటసుబ్బయ్య,అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. బుధవారం కొత్తపల్లె గ్రామంలో సచివాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అర్హులుగా ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఉండకూడదనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అనంతరం ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అక్కడికక్కడే సమస్యలను సంబంధిత అధికారులకు వివరిస్తూ పరిష్కరించాలని సూచించారు.

సచివాలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

మండలంలోని వేల్పుల సచివాలయ సముదాయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ భవన సముదాయాన్ని ప్రారంభించి ఏడాది పూర్తిచేసుకున్న రోజును పురస్కరించుకొని వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని వి.కొత్తపల్లె గ్రామంలో ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కోగటం వెంకట బయపురెడ్డి, మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డిలతో కలసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఇందుకు సంబంధించి ఈనెల 28, 29, 30 తేదీలలో జరిగే కార్యక్రమాల గురించి పరిశీలకుడు రామలింగారెడ్డి ఎంపీకి వివరించారు. సచివాలయ సిబ్బందికి ఆటలపోటీలు, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నవరత్నాలపై మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాజారెడ్డి, ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకు

ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి


చెన్నూరు బెస్తకాలనీలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

చెన్నూరు : ఎక్కడన్నా మిగిలి ఉన్న సమస్యలను తెలుసుకొని క్షేత్రస్థాయిలో వాటిని పరిష్కరించడమే గడపగడపకు మన ప్రభుత్వం లక్ష్యమని, అలాగే అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు, బుధవారం చెన్నూరు టౌన్‌లోని కొత్త గాంధీనగర్ పరిధిలోని కుమ్మర కాలనీ, ఎరుకల కాలనీ, బెస్త కాలనీ, బుడ్డాయపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఆయన తనయుడు చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజనేయులురెడ్డి పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఏ కుటుంబానికి ఎంతెంత లబ్ధి చేకూరిందో తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి , ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్‌పీఎస్‌ఆర్, వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, కమలాపురం నియోజకవర్గం మైనార్టీ కన్వీనర్ అన్వర్‌బాషా, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

వేంపల్లె : ఇటీవల మృతిచెందిన డ్రైవర్ ఆర్.రామకృష్ణ కుటుంబానికి వైఎస్సార్ సుమో స్టాండ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం స్థానిక పుల్లయ్య తోటలో నివాసముంటున్న మృతుడి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. అనంతరం రూ.30వేలు నగదును అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సుమో స్టాండ్ అధ్యక్షుడు నాగేంద్రబాబు, ఉపాధ్యక్షుడు రాజగోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అంజి, ప్రధాన కార్యదర్శి విజయ్, రమణ, సూరి, రాజా, మాధవ, ఆది, రంగారెడ్డి, రామయ్య, సుధాకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటలను పరిశీలించిన డ్వామా పీడీ

వీరపునాయునిపల్లె : ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని పాయసంపల్లె గ్రామంలో 2023-24కు సంబంధించి సాగు చేసిన పండ్ల తోటలను బుధవారం డ్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డి పరిశీలించారు. పండ్లతోటల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉపాధి హామీ పథకం ద్వారా వారికి అందించే లబ్ధి గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పండ్ల తోటలు సాగు చేసిన రైతులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

సీతారామాలయ నిర్మాణానికి విరాళం అందజేత

చింతకొమ్మదిన్నె : మండలంలోని ముదిరాజ్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాలయ నిర్మాణానికి బుధవారం సీకె దిన్నె జెడ్పీటీసీ సభ్యుడు పి.నరేన్ రామాంజులు రెడ్డి రూ.25వేలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ క్రిష్ణయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు గజ్జల శ్రీరామిరెడ్డి, లక్ష్మిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యోగాసనాలతో ఆరోగ్యం



యోగాసనాలు చేస్తున్న విద్యార్థినులు

పులివెందుల టౌన్ : యోగాసనాలతో మంచి ఆరోగ్యంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థి ప్రేరణ కార్యక్రమంలో భాగంగా యోగా ప్రాముఖ్యత గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా చేయడం వల్ల ఆరోగ్యం, మానసిక దృఢత్వం కలుగుతుందన్నారు. యోగా మాస్టర్ శివలక్ష్మి మాట్లాడుతూ నిత్యజీవితంలో యోగాసనాలు ఎంతో తోడ్పతాయన్నారు. వైస్ ప్రిన్సిపల్ సుధీర్, పీఆర్‌ఓ బాలనారాయణ, సిప్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి పాల్గొన్నారు

టిడ్కో ఇంటి పత్రాలు అందజేత

ఎర్రగుంట్ల : మున్సిపల్ పరిధిలోని ఇళ్లు లేని లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఐదో వార్డు సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు డి. సూర్యనారాయణరెడ్డి ఇంటి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సీపీఐ బస్సుయాత్రను జయప్రదం చేయండి

వేంపల్లె : సీపీఐ బస్సుయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుబ్రమణ్యం, ఆ పార్టీ ఏరియా కార్యదర్శి వెంకటరాములు కోరారు. బుధవారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో బస్సు యాత్ర పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి పేరుతో సీపీఐ ఆధ్వర్యంలో బస్సుయాత్ర జరుగుతోందన్నారు.

లయోలా పాలిటెక్నిక్‌తో జీఎన్‌డీ కంపెనీ ఎంఓయూ

పులివెందుల టౌన్ : స్థానిక లయోలా(వైఎస్‌ఆర్) పాలిటెక్నిక్ యాజమాన్యంతో బుధవారం జీఎన్‌డీ సొల్యూషన్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ఎంఓయూ కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపల్ బ్రిట్టో తెలిపారు. కంపెనీ చైర్మన్ అన్నారెడ్డి శివారెడ్డి, పార్మర్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, బృందం అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ ఫాదర్ ఆంటోని స్వామి, వైస్ ప్రిన్సిపల్ విజయరాజు పాల్గొన్నారు.